జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 5 | జులై | 2025 ◆ పేజీలు : 5



# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు.నెలవారి తనిఖీల్లో భాగంగా ఈ.వి.ఎం. గోడౌన్ ను తనిఖీ చేసి,గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి,తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...



# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- అన్ని శాఖల యంత్రాంగం సమన్వయంతో కలిసి పని చేయాలి
- గత అనుభవాలను దృష్టా మరిన్ని పునరావాస కేంద్రాల ఏర్పాటు
- మున్నేరు లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూలై 04 ప్రజా జ్యోతి :**మున్నేరు వరదలలో లోతట్టు ప్రాంతాలలో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని మున్నేరు లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. కాల్వ ఒడ్డు మున్నేరు బ్రిడ్జి, బొక్కలగడ్డ, వినాయక నిమజ్జన ఘాట్ ప్రాంతం, ప్రకాష్ నగర్, జల గంనగర్ తదితర ప్రాంతాలను రాబోయే వరద ప్రభావం విపత్తు నిర్వహణపై ఎస్డీఆర్ఫ్ బృందాలు, రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, పోలీస్, మునిసిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు

2 లో...

# ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ కు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ లిమిటెడ్ కు తమ కళాశాలకు చెందిన ఐదు గురు విద్యార్థినులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.హైదరాబాద్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్యాంపస్ పూల్ డ్రైవ్ లో తమ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరచారని, జిల్లాలోని అత్యధికంగా ఐదు గురు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. గురువారం ఎంపిక పత్రాలను అందుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అటానమస్ హోదాను సాధించిన అనంతరం తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగ లిగామని తెలిపారు.వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట ఆన్లైన్ టెస్ట్లో తొమ్మిది మంది ఎంపిక

మిగతా 2 లో...



# తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ట్రాన్స్ పోర్ట్ బృందం అకస్మిక తనిఖీలు





## పలు రెస్టారెంట్లు తనిఖీలు

## నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** శుక్రవారం ఖమ్మం నగరంలోని పలు రెస్టారెంట్లు, వివిధ రకముల మసాలా దినుసులు స్పెసెస్ ,పచ్చళ్ల తయారీ, స్వీట్స్ తయారీ కేంద్రాలపై తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోఫర్స్ బృందం ఆకస్మిక దాడులు నిర్వహించింది.తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఉన్నతాధికారులు, ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి. శివలీల ల ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి,పి.స్వాతి,శ్రీషిక,సిహెచ్.లోకేష్ శరత్ లతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్ లో గల పి ఎస్ కే ఫుడ్స్ అండ్ స్పెసెస్,ఎన్టీఆర్ సర్కిల్ లో జీ.పి.రెడ్డి ఘీ స్వీట్ షాప్, ఐస్ క్రీమ్ యూనిట్ , పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పాలమూరు గ్రిల్స్ రెస్టారెంట్ నందు వంట గది అపరిశుభ్రంగా ఉండడం,

మిగతా 2 లో...

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



(మొదటి పేజీ తరువాయి... )
భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని,భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో కే.శ్రీనివాసరావు,ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

## ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ కు ఐదుగురు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



(మొదటి పేజీ తరువాయి... )
అవ్వగా,చివరి హెచ్. ఆర్.రౌండ్లో ఐదు గురు అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి.ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఆరు నెలల పాటు శిక్షణలో భాగంగా 3.60 లక్షల రూపాయలు అందుకుంటారని, తదనంతరం తొమ్మిది లక్షల పై చిలుకు వార్షిక ఆధాయం పొందుతారని తెలిపారు. 50కు పైగా అభివృద్ధి చెందిన దేశాలలో విస్తరించిన సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ లో తమ కళాశాల విద్యార్థినులు సిస్టమ్ ఇంజనీర్ గా ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.రాష్ట్రప్రభుత్వ తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ సహకారంతో నిర్వహించిన ఎంపికలలో జిల్లాలోనే అగ్రగామిగా నిలవడం పై టాస్క్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యన్.శ్రీనివాసరావు,టి.పి.ఒ.యన్ సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**నేలకొండపల్లి, జులై 4ప్రజా జ్యోతి:** హైద్రాబాద్ లో జరిగిన కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షుల సభ కు మండలం నుంచి పెద్ద సంఖ్యతో తరలివెళ్లారు. శుక్రవారం ర్యాలీ ని నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...కాంగ్రెస్ ను స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేలా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, మంత్రి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, తీగ రమణయ్య, యడవల్లి హుస్సేన్ గౌడ్, సైదా, నంబూరి నరేష్, తేజావత శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు లోతట్టు ప్రాంతాల్లో నష్ట నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి...





(మొదటి పేజీ తరువాయి... )
ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను నియమించినట్లు,ప్రజలకు వారి సేవలు అందించాలని సూచించారు. అధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కేంద్రంలో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో 3 నెలల పాటు ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా రిహాబిలిటేషన్ సెంటర్ లను ముందుగా గుర్తించాలని, అవసరమైన పక్షంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లను కూడా రిహాబిలిటేషన్ సెంటర్ గా ఏర్పాటు చేయాలని అన్నారు.వాతావరణ శాఖ నుంచి వరద ముప్పు ఉందని హెచ్చరిక రాగానే జిల్లాలో వరద సమయంలో అవసరమైన బోట్లు,రోప్స్,లైఫ్ జాకెట్,మైక్స్,లైట్లు, జేసిబి , క్లినింగ్ ఎక్విప్మెంట్ మొదలగు సామాగ్రి డివిజన్, గ్రామం వారీగా అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, సహాయ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దారు సైదులు, రాంప్రసాద్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఎంపీడివో కుమార్, ఎన్డిఆర్ఎఫ బృందం సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ట్రాన్స్ పోర్ట్ బృందం అకస్మిక తనిఖీలు





(మొదటి పేజీ తరువాయి... )
రిఫ్రిజిరేటర్, కోల్డ్ ఛాంబర్ లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మెయిన్ టైన్ చేయకపోవడం, సుమారు రెండు వేల రూపాయల విలువ కలిగిన ఎనిమిది లీటర్ల కాలం చెల్లిన ఫ్రూట్ క్రషెస్,సుమారు 19 వేల రూపాయల విలువ గల 40 కిలోల కాజు,షాజీరా, నూడిల్స్, ఇతర ముడి సరుకులపై లేబుల్ డిఫెక్ట్స్ కలిగి ఉండడం, అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించి, హోటల్ యాజమాన్యం పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ,అప్పటికప్పుడే ప్రజల ఆరోగ్యానికి భంగం కలగకూడదని వాటిని ధ్వంసం చేసి ఎఫ్.ఎస్.ఎస్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే వైరా రోడ్ లో పిఎస్కె ఫుడ్స్ అండ్ స్పెసెస్ లో విస్తృత తనిఖీలు చేయగా, ఫుడ్ హ్యాండ్లర్స్ ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు,వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, తయారీ కేంద్రంలో తగిన లైటింగ్,వెంటిలేషన్ లేకపోవడం, ప్లాస్టిక్ డ్రమ్ములలో పచ్చళ్లను నిల్వ ఉంచడం, ముడి సరుకులు నిల్వ ఉంచడానికి సరైన స్టోరేజ్ సదుపాయాలు లేకపోవడం, ఆహార పదార్థాలు, ముడి సరుకులపై ఈగలు ఉండడం గుర్తించి లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్, మినపప్పు, రాక్ సాల్ట్ ,బెల్లం, నూనె, నెయ్యి, మొదలగు పదార్థాలను గుర్తించి యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన టాస్క్ ఫోర్స్ హెడ్ వీ జ్యోతిర్మయి బృందం వాటిని సీజ్ చేసినట్లు, అనుమానిత శాంపిల్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ హెడ్ తెలిపారు. ఎఫ్.ఎస్.ఎస్. చట్టం 2006 ఉల్లంఘించినందుకు నోటీసులు జారీ చేశారు.వైరా రోడ్ లో గల ఐబాకో ఐస్ క్రీమ్ యూనిట్లో సరైన పేరుతో లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీములు,చాక్లెట్లు నిల్వ ఉంచడం,తయారీ,ఎక్స్పైరీ డేట్ లను వినియోగదారులకు సరైన విధములో డిస్ప్లే చేయకపోవడం,అపరిశుభ్ర వాతావరణంలో రిఫ్రిజిరేటర్లలో చాక్లెట్లు ఇతర పదార్థాలను నిల్వ ఉంచడం, సరైన పెస్ట్ కంట్రోల్ పద్ధతులను పాటించకపోవడంతో యాజమాన్యానికి నోటీసులు అందించడం జరిగింది.ఎన్టీఆర్ సర్కిల్ లో గల జిపి రెడ్డి ఘీ స్వీట్స్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో కేక్స్ తయారు చేయడం, కేక్స్, ఇతర స్వీట్స్ తయారీలో హానికర రసాయనాలు కలిగినటువంటి రంగులు కలపడం,ప్లాస్టిక్ బకెట్లలో క్రీమును నిల్వ ఉంచడం, ఈగలతో కూడినటువంటి కేకు ను నిల్వ ఉంచడం, 20 వేల రూపాయల విలువగల ఐదు కిలోల కాలం చెల్లిన చెర్రీస్, ఫ్రూట్ క్రషెస్, గుర్తించి వాటిని ప్రజారోగ్యం నిమిత్తం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగింది. లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన సుమారు 30 వేల రూపాయల విలువ గల 15 కిలోల కన్ఫెక్షనరీ పదార్థాలు, డ్రై ఫ్రూట్స్,మిస్సలేనియస్ పదార్థాలను సీజ్ చేయడం జరిగింది.ఈ రకమైన ప్రజారోగ్యంతో చెలగాటమాడే ఆహార తయారీదారులు, ఆహారం అమ్మేవారు ఆహార పరిరక్షణ ప్రమాణాలను పాటించి, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా ఆహారాన్ని ప్రజలకు విక్రయించాలని హెచ్చరిస్తూ లేనియెడల చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ, అవసరమైతే సంబంధిత శాఖ సహాయంతో సీజ్ కూడా చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆహారాన్ని తయారుచేసి,నిలువ చేసి, రవాణా చేసి ప్రజలకు అమ్మే వ్యాపారస్తులు కల్తీల పట్ల అవగాహన పెంచుకోవాలని,ప్రజలకు స్వచ్ఛమైన శుచి, శుభ్రత గల ఆహార పదార్థాలను, ఆహార వ్యాపారులు సరైన బాధ్యతతో వ్యవహరించాలని, సురక్షితమైన కల్తీ లేని ఆహారాన్ని ప్రజలకు అందించవలసిందిగా వ్యాపారస్తులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వంకాయలపాటి జ్యోతిర్మయి సూచించారు. ఈ నిబంధనలు పాటించని యెడల చట్ట ప్రకారం శిక్షకు గురి కాబడతారని హెచ్చరించడం జరిగింది.ఈ టాస్క్ ఫోర్స్ దాడులలో అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# టీడీపీ సీనియర్ నేతకు ఘన నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

- శోక సంద్రంలో ఖమ్మంరూరల్ మండల టీడీపీ అభిమానులు
- ఖమ్మంరూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మంరూరల్ మండల పార్టీ అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్,అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది, ఖమ్మం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించిందన డంతో మెరుగైన వైద్యం కోసం తన అనుచరులు హుటాహుటిన హైద్రాబాదు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు, పార్థివ దేహాన్ని ముందుగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సందర్శనార్ధం ఉంచారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్,పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు, తన కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు, వారి మరణం టీడీపీ పార్టీకి తీరని లోటని పార్టీకి చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తుచేసుకున్నారు,అనంతరం స్వగృహం అయిన నాయుడుపేట గ్రామానికి తీసుకు వెళ్లి నాయకులు కార్యకర్తలు అభిమానులు సందర్శించి ఘననివాళులు అర్పించారు.తదానంతరం ఖమ్మం జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం, పాలేరు నియోజకవర్గం టీడీపీ భాధ్యులు కొండబాల కరుణాకర్ కొంత దూరం వరకు దివంగత సానబోయిన శ్రీనివాస్ గౌడ్ పార్థివ దేహం పాడె మోసారు. అనంతరం మేళతాళాలతో అంత్యక్రియలు జరిగాయి, అంత్యక్రియలలో పాల్గొన్న రాష్ట్ర జిల్లా మండల నాయకులు, అభిమానులు కార్యకర్తలు భారీ జన సందోహంతో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమనకి జిల్లా నాయకులు కేతినేని హరీష్, గుత్తా సీతయ్య,ప్యారిస్ వెంకన్న,గుండెపిన్ని నాగేశ్వరరావు, కూచిపూడి జై,చంద్ర రవి, అబ్దుల్ మజీద్, చింతనిప్పు నాగేశ్వర్ రావు,బోడేపూడి రవి,కొలికొండ మురళీ,గడిపూడి వెంకటేశ్వర్లు, కొప్పుల నాగేశ్వర రావు, సుందర్ రామిరెడ్డి,మందపల్లి కోటేశ్వరరావు,పాలడుగు క్రిష్ణ ప్రసాద్, చుండూరు రాజరాజేశ్వరి, నల్లమల రంజిత్,పెనుగొండ ఉపేందర్, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య ,అరెకట్ల కొండలరావు,నామా ప్రసాద్ ,రావుట్ల సత్యనారాయణ,మైనేని రవి కుమార్, నాగార్జున శ్రీనివాస్,చేతుల నాగేశ్వరరావు,నరాటి బాలక్రిష్ణ, సైదులు,తాడిశెట్టి స్వాతి ఉపేందర్, చావా రామారావు,చావా అజయ్, నల్లమోతు సత్యనారాయణ,కర్నాటి అశ్వనీకుమార్, ఉన్నం శ్రీనివాస్, మం దపల్లి రజని, మేకల సత్యవతి, మంగమ్మ, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, జేమ్స్,విజయ్,నాయకులు,కార్యకర్తలు తదితరులు భారీగా తరలి వచ్చారు.

# త్రివేణి పాఠశాల వన మహోత్సవం

- త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి








**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గత వారం రోజులుగా త్రివేణి విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో, స్కూల్ ఆవరణలో మొక్కలు నాటుతూ ప్రకృతి పట్ల తమకు ఉన్న బాధ్యతను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వన మహోత్సవాన్ని జీవిత ఉత్సవంగా భావిస్తారు.వన మహోత్సవాన్ని ప్రారంభించడం వెనుక ఉన్న నినాదం భూమి తల్లిని కాపాడటం.అందుకే దీనిని వన మహోత్సవం అని పిలుస్తారు. మన భూమికి మరిన్ని చెట్లను నాటడం ఎంత అవసరమో మనందరికీ తెలుసు.ప్రజలు ఇళ్ళు,కార్యాలయం,పాఠశాల,కళాశాలలు మొదలైన వాటి లో చెట్లను నాటాలి అని తెలియజేశారు. త్రివేణి సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ ఈ పండుగ మన భూమికి,పర్యావరణానికి నేరుగా సంబంధించినది కాబట్టి జరుపుకోవడం చాలా ముఖ్యం.జనాభా చాలా వేగంగా పెరుగుతోంది. మనం అభివృద్ధిలో మునిగి ఉన్నాం కానీ అభివృద్ధి మరియు పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడుకోవడంపై శ్రద్ధ చూపడం లేదు. చెట్లు మన పర్యావరణానికి మూలం,అత్యు మ ఫలితాలను తీసుకురావడానికి మనం ఉత్తమ ప్రయత్నాలు చేయాలి అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం, ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైంది. మనిషి మనుగడను చిన్నాభిన్నం చేస్తుంది. అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు, వడగాల్పులు సహా ప్రకృతి విపత్తులుతో పాటు మరెన్నో వాతావరణ సమస్యలకు పర్యావరణమే కారణం. మరి అలాంటి పర్యావరణం పరిరక్షణకు మొక్కల పెంపకమే పరిష్కారం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రివేణి విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటి బాధ్యతను స్వీకరిస్తామని కూడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కా్ౖరటగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు, 50 వేలు జరిమానా

- కొత్తూరు గ్రామంలో జరిగిన సంఘటన.

**సత్తుపల్లి జూలై4(ప్రజా జ్యోతి):** బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో)లో మామిడి పాపారావు 30 సం,, 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50 వేలు జరిమానా విధిస్తూ ఎఫ్ టి సి–II ఖమ్మం, న్యాయమూర్తి కె. ఉమాదేవి శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సత్తుపల్లి మండలానికి చెందిన 7 ఏళ్ల బాలిక 2023 ఆగస్టు 13 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై సత్తుపల్లిమండలం, కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి పాపారావు బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ,తీవ్ర భయాందోళనకు గురై ఇంటికి వచ్చి తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2023 ఆగస్టు 13న స్థానిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో బాలికతల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ ఇర్సేడ్ వాదించారు.విచారణ అధికారులు. అప్పటి ఏసీపీ రామానుజం, ప్రస్తుత ఏసీపీ రఘు, ఇన్స్పెక్టర్, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి,కోర్టు కానిస్టేబుల్ రవి కుమార్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## హైద్రాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**నేలకొండపల్లి, జులై 4 ప్రజా జ్యోతి :** హైద్రాబాద్ లో జరిగిన కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షుల సభ కు మండలం నుంచి పెద్ద సంఖ్యతో తరలివెళ్లారు. శుక్రవారం ర్యాలీ ని నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...కాంగ్రెస్ ను స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించేలా ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, మంత్రి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, తీగ రమణయ్య, యడవల్లి హుస్సేన్ గౌడ్, సైదా, నంబూరి నరేష్, తేజావత శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించకుంటే చర్యలు

- మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు



**నేలకొండపల్లి, జూలై 4 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు హెచ్చరించారు. మండలం లోని పలు గ్రామాలలో పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాణ్యత గురించి విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పెట్టకపోతే తమకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులను కోరారు. అనంతరం ఏజెన్సీలు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వంటలను ఉపాధ్యాయులు నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున్న తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు నిత్యం తనిఖీలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆయా సీఆర్పీలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వహాకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ లా కాలేజ్ అవగాహన సదస్సు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మైనర్ లా కాలేజీ లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, ఖమ్మం నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి కె వి చంద్రశేఖర్ రావు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ గురించి ఆర్థికంగా వెనుకబడి న్యాయ సహాయం కొరకు ధనం నీ వెచ్చించ లేని న్యాయ సేవాధికర సంస్థ ఖమ్మం అందించే ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. పారా లీగల్ వాలంటీర్ యొక్క బాధ్యతలను వివరించి ఆసక్తి ఉన్న న్యాయ విద్యార్థులను పారా లీగల్ వాలంటీర్ గా నమోదు చేసుకోమని తెలిపారు సీనియర్ న్యాయ వాది పి. సంధ్య రాణి మాట్లాడుతూ జాతీయ సేవాధికర సంస్థ ప్రవేశ పెట్టిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నంద చిరంజీవి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సానబోయిన శ్రీనివాస్ గౌడ్ మృతి మాజీ ఎంపీ నామ సంతాపం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ సానబోయిన శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత,ఖమ్మం మా జీ ఎంపీ నామ నాగేశ్వరరావు వి చా రం వ్యక్తం చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట కు చెందిన శ్రీనివాస్ గౌడ్ గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే నామ వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. శ్రీనివాస్ గౌడ్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియ జేస్తూ శ్రీనివాస్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థించారు.పలు వురు నివాళి బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్య క్షులు బెల్లం వేణు గోపా ల్,కూసుమంచి మండల నాయకులు మాల్లీడి వెంక న్న,నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కన కమేడల సత్యనారాయణ, బిఆ ర్ఎస్ నాయకులు వాకదాని కోటేశ్వరరావు, సంజీవ రెడ్డి, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరా జు,స్థానిక నాయకులు నారపాటి రమేష్, అట్లూరి వీరబా బు, వెంపటి ఉపేం దర్,గనపారపు శ్రీను, గోనె నాగిరెడ్డి, పల్లెబోయిన వెంకటేశ్వర్లు,దాట్ల ప్రసాద్,మామిళ్ళ సాంబి రెడ్డి తదితరులు ఖమ్మం రూరల్ మం డలం, నాయు డుపేట గ్రామం వెళ్లి సానబోయిన శ్రీనివాస్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున శ్రీనివాస్ బంధువులు, శ్రేయో భిలాషులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో

## లాయర్లకు యూనిఫాం క్లాత్ కిట్ల పంపిణీ

- కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది స్వామి రమేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిద్ధం చేసిన యూనిఫామ్ క్లాత్ కిట్లను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది, ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి రమేష్ కుమార్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లాయర్లకు శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో ఎంపీ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు, ఉద్యోగులకు ఎంపీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ బాధ్యులు లక్కినేని సత్యనారాయణ,కోనా చంద్రశేఖర్ గుప్తా, ఖమ్మం బాధ్యులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లెట్రిన్ పైపుల్ని డ్రైనేజీలోకి కలిపిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**కల్లూరు జులై 04(ప్రజా జ్యోతి):** ఖాన్ ఖాన్ పేటలో నివాసం ఉంటూ కెనరా బ్యాంక్ లో ఉద్యోగం చేస్తున్న వ్యక్తి గత ఐదు సంవత్సరాల నుంచి లెట్రిన్ పిట్టు బావి నుంచి డైరెక్ట్ గా పివిసి పైపులు ద్వారా డ్రైనేజీలోకి కలుపుతున్న వైనం ఖాన్ ఖాన్ పేటలో కనబడుతుంది.ఇటీవల వర్షాలకు అతని స్వగృహము నందు దుర్వాసన వస్తుండటంతో పరిశీలించగా డ్రైనేజీలోకి పివిసి పైపులు ఉన్నట్లు స్థానికులు గమనించి అడుగగా నా ఇష్టం అంటూ నిర్లక్ష్యపు సమాధానంతో అడిగిన వారిని బెదిరిస్తూ నేనొక బ్యాంకు ఎంప్లాయ్ ని నన్ను ఎవరు ఏమీ చేయలేరు.నా మీద ఎవరైనా కంప్లైంట్ ఇస్తే వారి సంగతి చూస్తా అని దౌర్జన్యంగా మాట్లాడుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని స్థానికులు అంటున్నారు. అసలే వర్షాకాలం సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్న సమయంలో తన స్వార్థం కోసం లెట్రిన్ పిట్ బావి నిండితే దాని తోడించడానికి ఖర్చు అవుతుందనే దురుద్దేశంతో చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి రోగాలు వస్తే నాకేంటి నాకు డబ్బులు మిగలాలి అనే స్వార్థముతో లెట్రిన్ ను డైరెక్ట్ గా డ్రైనేజీలోకి గుట్టు చప్పుడు కాకుండా గత ఐదు సంవత్సరాల నుంచి పంపిస్తున్న ఎవరికి అనుమానం రాకుండా గోప్యంగా ఉంచుతున్నాడు చుట్టుపక్కల వారు పలుమార్లు పలు విధాలుగా తెలియజేయగా ఎవరిని లెక్కచేయకుండా మొండి వైఖరిగా ప్రవర్తిస్తూ కెనరా బ్యాంక్ లో ఉన్నతమైన ఉద్యోగంలో పని చేస్తూ ఇటువంటి పనిచేయటం మంచిది కాదని పలువురు చర్చించుకుంటున్నారు.నలుగురు కు చెప్పాల్సింది పోయి తానే ఇలా చేయడమేంటని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.





### పంచాయతీ అధికారి వివరణ

కల్లూరు పంచాయతీ అధికారులకు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా మా సిబ్బందిని పంపించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ప్రజలకు హాని కలగకుండా చూస్తామని,అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

హైస్కూల్ విద్యార్థులకు

## ప్లేట్లు గ్లాసులు వితరణ

- 70 మంది విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ
- మెదక్ ఎక్సైజ్ సీఐ రాధ





**కల్లూరు జులై 04(ప్రజా జ్యోతి):** తాను చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సాయం చేయాలనే ఉద్దేశంతో మెదక్ లో ఎక్సైజ్ సిఐ గా పనిచేస్తున్న రాధ 70 మంది విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు.శుక్రవారం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సాయం చేయాలని సదుద్దేశంతో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన 70 ప్లేట్లు,70 గ్లాసులను తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను కూడా ఈ పాఠశాలలోనే చదివి ఇప్పుడు ఎక్సైజ్ సీఐగా మెదక్ లో పనిచేస్తున్నానని మీరు కూడా మంచిగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను తూచా తప్పకుండా పాటించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు.తన అక్క మేచర్ల సుజాత జ్ఞాపకార్థం గ్లాసులు ప్లేట్లు అందించినట్లు ఎక్సైజ్ సిఐ మేచర్ల రాధా తెలిపారు.ప్లేట్లు, గ్లాసులు అందించి హైస్కూల్ విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ రాధను,మారెమ్మ దేవాలయ వ్యవస్థాపకులు మేచర్ల మల్లేశ్వరరావు,మరియమ్మలను హైస్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం సుదర్శన్ రావు,ఉపాధ్యాయులు ఎండి మౌలాన, జ్యోతి, సోమేశ్వరరావు,విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర మోహన్ రెడ్డి,పూర్వ విద్యార్థి గోపాల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి మండలంలో

## యూరియా కొరత పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు

- రైతులకు యూరియా బస్తాలను సొసైటీ ద్వారా మాత్రమే పంపిణీ చేయాలి.
- భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండలం



**పెనుబల్లి, జులై 04, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ పెనుబల్లి మండల వ్యవసాయ శాఖ అధికారులు ప్రైవేట్ డీలర్లకు కొమ్ము కాస్తూ, రైతులపై విచక్షణా రహితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పెనుబల్లి మండలం లో రైతులకు అందించాల్సిన యూరియా ను 60 శాతం సొసైటీకి, 40 శాతం ప్రైవేట్ డీలర్లకు అప్పజెప్పారని, పెనుబల్లి మండలం లో ఒకే డీలర్ కు 50 టన్నుల యూరియా ఇవ్వటం జరిగిందిని, ఆ డీలరు అతని ఖాతాదారుల వరకే యూరియాను అందిస్తూ మిగిలిన వారికి నా దగ్గర దొరకట్లేదు అనే సమాధానంతో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. దళారులు యూరియా బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తున్నా వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులకు వెంటనే యూరియా బస్తాలను సొసైటీ ద్వారా పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ నుంచి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, మండల కార్యదర్శి కోటా సుధాకర్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చక్కిలాల మంగేశ్వరరావు, పెనుబల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ నూతన భవనాన్ని ప్రారంభించాలి

- ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలి
- ఆసుపత్రి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలి
- ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలు : శీలం పకీరమ్మ





**పెనుబల్లి, జులై 04, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పకీరమ్మ, పెనుబల్లి మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి గురువారం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆస్పత్రిని నూతన భవనంలోకి వెంటనే మార్చాలని, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో రోగుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల వైద్యాధికారి దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రారంభం కావడంతో ఆస్పత్రిలో రోగుల తాకిడి పెరుగుతున్న దృష్ట్యా రోగుల అవసరాలకు తగినట్లుగా ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ వలసిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా అన్ని గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆర్టీసీ బస్టాండ్ కు మద్య దూరం ఎక్కువగా ఉండటం వల్ల ఆసుపత్రి వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జాజిరి జ్యోతి, రత్నకుమారి, తన్నీరు కృష్ణవేణి, ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు మర్రి రజిని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల సమయంలో ప్రత్తి పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి

**పాలేరు జూలై 4 ప్రజా జ్యోతి :** గత 3–4 రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రత్తి పంటకు నష్టం వాటిల్లే అవకాశం వుంది . ఈ నేపథ్యంలో అధిక వర్షాలకు వల్ల ప్రత్తి పంటను కాపాడుటకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల్లో ముఖ్యంగా నీటిని సాధ్యమైనంత త్వరగా తీసివేయాలి. వీలైనంత త్వరగా భూమిలో తేమను తగ్గించడానికి అంతర కృషి చేయాలి . దీని ద్వారా భూమిలో తేమ తగ్గి మొక్కలు సాధారణ స్థాయికి చేరుకుంటాయి. ప్రత్తి విత్తుకొని 20– 25 రోజులు దశలో ఉన్న పంటకు ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు 5 – 7 సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అంతర సేద్యం సాధ్యం కానీచో 20 – 25 రోజుల దశలో ప్రొపక్విజలోఫాప్ 10% EC 250 మిల్లీలీటర్లు, పైరీ థియోబాక్ సోడియం 250 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేయడం ద్వారా గడ్డి జాతి, వెడల్పాటి కలుపును నివారించవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి తెలిపారు. అలాగే అధిక వర్షాలకు నల్ల నేలల్లో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి. వేరు కుళ్ళును గమనించిన వెంటనే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటర్ నీటి కలిపి మొక్క మొదళ్ళ లో తడపాలి. అధిక వర్షాలకు లేత పసుపు రంగుకు మారిన మొక్కలకు పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే మొక్కలు సాధారణ స్థితికి చేరతాయి అని ఆమె తెలిపారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సిపిఎం డిమాండ్
- గ్రామపంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేత



**పాలేరు జులై 4 ప్రజా జ్యోతి :** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కర్ణబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నాయకన్ గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయితీ కార్యదర్శి దామోదర్ కు సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొన్న కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు అర్హత ఉన్న వారికి కాకుండా, అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించారని విమర్శించారు. ఇప్పటికైనా గ్రామంలో అర్హులైన నిరుపేదలను గుర్తించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట కనకమ్మ, గడ్డం మురళి, సింగం కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేశవాపురంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం







**తల్లాడ, జులై 4 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రా మంలో శుక్రవారం రేణుక యల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు శ్రీనివాసరా వు, తూము వీరభద్రరావు, ఏరువా గోపాలరావు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి పూజలు చేశారు. అనం తరం మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆల య కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు



**తల్లాడ, జూలై 4 (ప్రజా జ్యోతి) :** తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో శుక్రవారం రేణుక యల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పూజలు చేశారు. వారు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం కోటిరెడ్డి, వజ్రాల రాంరెడ్డి, పోయింది గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీ లం కోటారెడ్డి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 15వ బెటాలియన్ లో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**సత్తుపల్లి జూలై4(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని సింగారం గ్రామంలో గల 15వ పోలీసు బెటాలియన్ కీర్తిశేషులు దివంగిత నేత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ శ్రీ ఎన్.పెదబాబు పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ శ్రీ కొణిజేటి రోశయ్య మంచి విద్యావేత్త అని, భాహు భాష ప్రవీక్యుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మంచి సేవలను అందించారని అన్నారు. అనేక రకాల మంత్రి శాఖలను సమర్ధవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. 2007లో ఆంధ్ర విశ్వవిద్యాలయం రోశయ్యకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసిందన్నారు. అటువంటి మహనీయుల ఆశయ సాదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు దళాధిపతి ఏ.అంజయ్య మరియు సహాయ దళాధిపతి ఎస్ డి రంగారెడ్డి మరియు ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.